# పోషక విలువలు గల సిరి ధాన్యాలతో ఆరోగ్యం



**నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్తః**
అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాల ఆహారపదార్థాలను సేకరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని డిఆర్‌డిఏ, కృషివిజ్ఞాన కేంద్ర, ఐసిడిఎస్ తదితర శాఖలు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్స్‌ను ప్రారంభించారు. డిఆర్వో పుల్లయ్య, డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జయదేవ్, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, ఉద్యానశాఖ అధికారి నాగరాజుల అధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అతితక్కువ వర్షపాతంతో అధిక ఉత్పత్తులనిచ్చే పోషక విలువలు గల సిరిధాన్యాల ఆహార ఉత్పత్తులపై రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. పది చిరుధాన్యాల స్టాల్స్‌ను సందర్శిస్తు వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలుషిత ప్రపంచంలో కల్తీ ఆహార పదార్థాలు సేవించకుండా చిరుధాన్యాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. చిరుధాన్యాల పంట ఉత్పత్తులపై రైతుల్లో అవగాహన కల్పించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. జిల్లా అంతటా చిరుధాన్యాల పంట విస్తీర్ణాన్ని పెంచేవిధంగా కృషిచేయాలని వ్యవసాయ, వాటి అనుబంధశాఖల అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు తయారుచేసిన చిరుధాన్యాల ఆహారపదార్థాలను రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. చిరుధాన్యాలను సేవించి ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టరు కోరారు. సమావేశంలో ఐసిడిఎస్ అధికారులు, పొదుపు మహిళలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల
# వార్త

21 మార్చి 2023 | మంగళవారం | పేజీలు 4


## అంతా మా ఇష్టం..
# అడిగేవారెవరు..!?


•వివరాలు 2లో

- గుట్టుచప్పుడుగా.. సిండికేట్‌గా వేలం పాట
- అధికారులకు భారీగా ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు

**అంతా నాఇష్టం..అంతా నాఇష్టం..ఎడాపెడా ఏమిచేసినా అడిగేదేవడ్రా నాఇష్టం..చెడా మడా చెలరేగినా చెప్పేదేవడ్రా నాఇష్టం..మీ ఇళ్లలో గబ్బిళాలనే పెంచండి అంటా నాఇష్టం..కూ.కూ అని గుడ్లగూబని కూయించమంటా నాఇష్టం..అంతా నాఇష్టం అని కౌరవుడు సినిమాలో నాగబాబు పాడిన గానం ఎంతగానో ఆకట్టుకుంది. అయితే ఆదే తరహాలో ఎమ్మిగనూరులో మునిసిపల్ కార్యాలయంలో ఓ అధికారి అధికార పార్టీ చోటా యువ నాయకుడితో చేతులు కలిపి అంతా నాఇష్టం ఆడిగేవారెవ్వరూ.. అన్నట్లు వ్యవహరిస్తున్నాడు.ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులు ఉన్నా వారెవరికీ పూర్తి స్థాయి పనులు అప్పగించకుండా ఓ అధికారి అన్నీ తానై హవా కొనసాగిస్తున్నారనే గుసుగుసలు వినిపిస్తున్నాయి. విభాగాధిపతిగా పేరుకు మాత్రమే అధికారులు ఉన్నారని, పెత్తనం మొత్తం ఆ అధికారే నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడుతో చేతులు కలిపి అంతా మాఇష్టం..ఆడిగేవారెవ్వరూ..? అన్నట్లు పురపాలన సాగిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**ఎమ్మిగనూరు అర్బన్,మార్చి 20 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పురపాలక సంఘంలోని మార్కెట్ల యందు 2023-24 సంవత్సరానికి రుసుము వసూలు చేసుకునేందుకు గాను నిర్వహించిన గుట్టుచప్పుడు వేలం పాటే ఇందుకు సాక్ష్యం అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది చోటా నాయకులను బీనామీలుగా పెట్టి పెత్తనం మొత్తం చోటా నాయకుడు దక్కించుకొని వసూలు చేసుకునేందుకు అధికారులతో చేతులు కలిపి గుట్టుచప్పుడుగా వేలం పాట నిర్వహించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వారపు మార్కెట్ కొరకు పాటాదారులు ఎవరు పాల్గొనలేదని, తిరిగి మంగళ వారంకు వాయిదా వేయడమైనది ప్రెస్‌నోట్ విడుదల చేయడం చూస్తే చాలా ఆశ్చర్యకరంగా ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గుట్టుచప్పుడు కాకుండా అధికారులు ఏకపక్షంగా ముగించిన మార్కెట్ వేలాలకు ప్రతిఫలంగా భారీగా మునిసిపల్ అధికారులకు ఓ లెక్క అందినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. సిండికేట్‌గా ఏర్పడ్డ అధికార పార్టీ నాయకులు మునిసిపల్ అధికారులతో ఏకపక్షంగా వేలాలను నిర్వహించాలని, వేలాలు నిర్వహిస్తున్న సమాచారాన్ని ప్రెస్‌నోట్ ద్వారా పత్రికలకు అందించకూడదని ముందస్తుగానే సూచించినట్లు సమాచారం. ఇందుకు ప్రతిఫలితంగా మీకు ముడుపులు ఎంత కావాలో తేల్చాలని భేరం పెట్టినట్లు తెలుస్తోంది.గత ఏడాది కంటే ఎంత మేర మీరు తక్కువ వేలం పాడి మునిసిపల్ ఆదాయానికి గండిపెడుతారో అంత మొత్తాన్ని మాకు ముట్టచెబితే తమకు వేలాలను ఏకపక్షంగా జరిపేందుకు ఏలాంటి అభ్యంతరం లేదని ఓ ప్రధాన అధికారి, సంబంధిత శాఖకు చెందిన ముఖ్య అధికారి..

# కైలాసవాహనంపై.. ఆదిదంపతుల విహారం

**: మహదుర్గ అలంకారంలో శ్రీభ్రమరాంబాదేవి**



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి20, ప్రభాతవార్త :**
శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవముల సందర్భంగా రెండవరోజైన సోమవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత ఉదయం గం.8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వర పూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి. అదే విధంగా ఉదయం 9.00గంటల నుండి అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కైలాసవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:**
ఈ ఉత్సవాలలో బాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను కైలాసవాహనసేవపై వేంచేబు చేయించి విశేషంగా అలంకారంమండపంలో పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడింది. కైలాసవాహనంపై ఆధిరోహించిన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సకలశుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది.



**మహదుర్గ అలంకారంలో అమ్మవారు:**
ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహదుర్గ అలంకారం గ్రామోత్సవం జరిగాయి. అష్టభుజాలు గల ఈ దేవి శంఖం, చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం, మొదలైన వాటిని ధరించి దర్శనం ఇచ్చారు. గ్రామోత్సవంలో శంఖం, ఢమురుకం, జే గంట, కోమ్మువాయిధ్యాం, కోలాటం, చెక్కభజన, జానపద పగటివేషాల ప్రదర్శన, తపెప్పట చిందు, కర్ణాటక జాంజ్, కర్ణాటక డోలు విన్యాసాలు, జానపదడోలు, నందికోలుసేవలతో గ్రామోత్సవ శోభాయిమానంగా జరిగింది. జరిగింది.



## ఎమ్మెల్సీపట్టభద్రుల గెలుపుతో..
# వైసీపీ నిరుత్సాహం..!

- పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ప్రజావ్యతిరేకతే కారణమా?
- ఎన్నికలముందే టిడిపి గెలుస్తుందని "వార్తపత్రిక" అనాడే చెప్పింది

**నేడు నిజమైంది**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ ప్రాంతమైన ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు వ్యతిరేక తతో ఉన్నారని టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపు ఉంటుందని నంద్యాల నుంచి "వార్తదినపత్రిక" లో వచ్చిన కథనం నిజమైందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రజలతో, పట్టభద్రులతో, నిరుద్యోగులతో, ఉద్యోగ ఉపాధ్యాయులతో వార్త దినపత్రిక వారి నుంచి అంతర్గతంగా సేకరించిన సమాచారం మేరకు ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా ఉన్నట్లు పత్రికల్లో ప్రచురితమైంది.**

**నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్తః**
ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘ నాయకులను ప్రలోభాలు పెట్టి విభజించు పాలించు సిద్దాంతంతో సంఘానికోక ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టి ప్రైవేట్ ఉపాధ్యాయుల ఓట్లను అర్హత లేనప్పటికి నమోదుచేసుకొని చావుతప్పి కన్ను లొట్టపోయినట్లు కేవలం 169 ఓట్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపొందడం విశేషం. ఉపాధ్యా యుల్లో గత ఏడాది కాలం నుంచి వారిపై ప్రభుత్వం పలువిధాలుగా మానసిక వేదనకు గురిచేస్తు యాప్‌ల పేరుతో చిన్న చిన్న విషయాలకు సస్పెండ్ చేయడంతో వారిలో అసహ నం వ్యతిరేకత పూర్తిస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏవరు కూడ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసినట్లుగా లేదని పరిశీలకులు భావిస్తున్నారు. పట్టభద్రులు, నిరుద్యో గుల విషయానికి వస్తే వారిలో కూడ వ్యతిరేకత భావం నెలకొంది.నంద్యాల, కర్నూలు జిల్లాల్లో వైసీపీ ఎమ్మెల్యేల పట్ల పట్టభద్రుల వ్యతిరేకత స్పష్టమైంది. వైసీపీ అదిష్టానం ప్రత్యేక అదేశాలు జారీచేసినప్పటికి జిల్లాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నామ మాత్రంగా పర్యటించి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. చాపకింద నీరులా ఉన్న వ్యతిరేకతను ఎమ్మెల్యేలు గుర్తించలేకపోవడం ఇంటలిజెన్సీ విభాగం ఇందులో కిందిస్థాయి ఓటర్ల నాడిని కనుక్కోలేకపోవడం విశేషం. పోటీలో ఉన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రారెడ్డి తండ్రి వెన్నపూస గోపాల్‌రెడ్డి ఇదే ప్రాంతం నుంచి గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో నంద్యాల, కర్నూలు జిల్లాల్లో ఎక్కువ సార్లు పర్యటించిన దాఖలాలు కనబడలేదు. ప్రజలు వైసీపీ పాలనపై కొంత అసంతృప్తితో ఉన్నారన్న విషయాన్ని అదిష్టానం గుర్తించకపోవడం విశేషం. సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుతున్నాయని పట్టణ ఓటర్లు, నిరుద్యోగులు, పట్టభద్రులు మాత్రం ఒకింత అసంతృప్తి జ్వాలలతో ఉన్నారు. సచివాలయ ఉద్యోగుల నియమాకాలు ఇచ్చినప్పటికి వారిపై పని ఒత్తిడి కారణంగా కొంత నిరాశలో ఉన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో టీచర్లకు సంబంధించి ఒక్క డిఎస్సీ నియమించకపోవడంతో బిఇడి, టిటిసి చేసిన నిరుద్యోగులు ఓట్ల రూపంలో ఇలా చూపించి ఉండవచ్చు. రాష్ట్రంలో 50 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారుగా వైసీపీపై ఉన్న వ్యతిరేకతను టిడిపి క్యాష్‌చేసుకోగలిగింది. వైసీపీ అదిష్టానం ఇది చిన్న విషయంగా భావించకుండా ఉపాధ్యాయులను, ఉద్యోగులను, పట్టభద్రులను, నిరుద్యోగులను రాబోయే రోజుల్లో వారిపట్ల, వారికి రావాల్సింది చెల్లిస్తే ఏమైనా మార్పులు జరిగే అవకాశాలు ఉంటాయని గుర్తించాల్సిన అవసరం ఉంటుందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. ఇవి సెమీఫైనల్ ఎన్నికలు కాకపోయినప్పటికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీల్లో వైసీపీ హవా చాటిందని కేవలం మూడు పట్టభద్రుల స్థానాల్లో గెలుపొందినంత మాత్రాన ప్రజలంతా టిడిపివైపు ఉన్నారనుకునే భ్రమలో టిడిపి ఉందని వైసీపీ పేర్కొంటుది.



## బాలకార్మిక పాఠశాల లేకున్నా..
# నిధులస్వాహా..!?




- ప్రభుత్వ నిధులు స్వాహాపై అధికారులు తలోమాట
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లను తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు
- మీకు సగం.. మాకుసగం పేరుతో లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం

**బడిబయట గల పిల్లల కోసం బాలకార్మిక పునరవాస పాఠశాలలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఉమ్మడి కర్నూలు జిలాలో 4 బాలకార్మిక పాఠశాలలు పనిచేస్తున్నట్లు రికార్డుల్లో ఉన్నాయి. అయితే నంద్యాల్లో రెండు బాలకార్మిక పాఠశాలలు ఉన్నట్లు గతంలో రికార్డులు నెలకొల్పారు. అందులో ఒకటి ఉన్నప్పటికి మరోకటి సుద్దులపేటలోని బాలకార్మిక పాఠశాల లేకపోయినప్పటికి లక్షలాది రూపాయల నిధులు స్వాహా అయ్యాయని అరోపణలు వినిపిస్తున్నాయి. ఈవిషయంపై ప్రభాతవార్తలో గత ఏడాది అక్టోబరు 23న కథనం ప్రచురితమైంది. ఈకథనానికి సంబంధించి విచారణ చేసినప్పటికి ఎలాంటి ఫలితాలు లేకపోవడం విశేషం.**

**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్తః**
నంద్యాల మండల విద్యాశాఖాధికారి బ్రహ్మం ఈ పాఠశాలను గతంలోనే మూసివేసినట్లు నివేదిక ఇచ్చారు. డిఆర్‌డిఏ పరిధిలో ఉన్న ఈ పాఠశాల నిధులస్వాహాపై తూతుమంత్రంగా విచారణ జరిపారు. జిల్లా కలెక్టర్లను తప్పుదోవ పట్టించి తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. మొదటి సారి వచ్చిన నిధులు లక్షలాది రూపాయలు స్వాహా అయినప్పటికి రెండవ సారి వచ్చిన నిధులను తిరిగి చెల్లించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తు నోట్‌ఫైల్‌ను కర్నూలు జిల్లా కలెక్టరుకు సమర్పించినట్లు తెలిసింది. 2019లో పాఠశాలను మూసివేశామని చెబుతున్న ఎంఇఓ 2021 ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు ఆ పాఠశాల నడిపినట్లుగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తు ఆర్‌సినం .సిఎల్/2/2021 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. అయితే తిరిగి ఆ పాఠశాలకు రెండవ విడతగా నిధులు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ నిధులను అధికారులు, నిర్వాహకులు నీకు సగం, నాకు సగం పేరుతో లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసేందుకు రంగం సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. విజిలెన్స్ శాఖ అధికారులు దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు.గతంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు సుందర్‌రాజు, అనిల్‌కుమార్, ఎడ్వర్డ్ రాజు, కృష్ణయ్యలు దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంట్లో బాలకార్మిక పాఠశాల లేకున్నా నిధులు స్వాహాపై చర్యలకు ఎసిబి, విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే అనేక అవకతవకలు బయటపడతాయని ప్రభుత్వ సొమ్ము స్వాహాకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ప్రభాతవార్త ప్రస్తుత డిఆర్‌డిఏ పిడి వెంకటసుబ్బయ్యకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికి స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై ఆర్‌ఆర్‌యాక్టు ఉపయోగించి నిధులను ప్రభుత్వానికి చెల్లించే విధంగ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గమనిస్తు.. సురక్షిత గమ్యం

- ప్రధాన కూడళ్ళల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు



**నంద్యాల క్రైం, మార్చి 20, ప్రభాతవార్తః**
పెరుగుతున్న జనాభాతో పాటు వాహనాలు రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నియంత్రణకు నంద్యాల్లో ట్రాఫిక్ పోలీస్‌శాఖ ప్రధాన కూడళ్ళల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు తూచతప్పకుండా పాటించండి. కళాశాల డ్రైవర్లకు, విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్‌శాఖ అవగాహన సదస్సులు నిర్వహించామని అజాగ్రత్త, అతివేగం వల్ల ప్రమాదం అంచుల్లో చేరుకుంటున్నారన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేశామని తెలిపారు. శ్రీనివాససెంటర్, సంజీవనగర్ గేట్, మున్సిపల్ అఫీసు, చామకాల్వ జంక్షన్, పద్మావతీనగర్, ఎస్‌బిఐ ఎటీఎం టెక్కె, కర్నూలు బైపాస్, ఐటిసి జంక్షన్‌ల వద్ద ప్రతిష్టాత్మకంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశామని ఎరుపు రంగు సిగ్నల్ పడినప్పుడు వాహనాలు నిలుపుకోవాలి, ఎల్లో పసుపురంగు సిగ్నల్ ఉన్నప్పుడు మీరు ప్రయాణించడానికి తయారుగా ఉండాలి. గ్రీన్ ఆకుపచ్చ రంగు సిగ్నల్ పడినప్పుడు ప్రయాణించవచ్చని తెలిపారు. రెడ్‌సిగ్నల్ పడినతరువాత మీకు ఎదురుగా ఉన్న ఎల్ఇడి లైట్లతో సమయం కనిపిస్తు ఉంటుంది ఆది అవరోహన క్రమంలో తగ్గుతూ ఉంటుంది వాటిని గమనిస్తు గ్రీన్ సిగ్నల్ వేసిన తరువాత మీరు వెళ్ళే చూపించుచూయారోమార్కు ప్రకారం మీరు ముందుకు వెళ్లవచ్చని తెలిపారు. విషయాన్ని గమనించి సురక్షిత గమ్యస్థానాలకు చేరాలని కోరారు.

# స్పందనతోనే న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ

**: స్పందన కార్యక్రమానికి 107 ఫిర్యాదులు..**






**కర్నూలు క్రైమ్, మార్చి, 20, ప్రభాతవార్త ః**
స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 107 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కుమారుడు ఆస్తి కోసం ఇబ్బంది పెడుతున్నాడని వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామానికి చెందిన కె శేషి రెడ్డి ఫిర్యాదు చేశారు. నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి కొందరు వ్యక్తులు నాకు ప్లాటు అమ్మి మోసం చేశారని కర్నూలు స్టాంటన్ పురంకు చెందిన విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. వేల్ పే ట్రేడింగ్ షేర్ మార్కెటింగ్ లో డబ్బులు డిపాజిట్ చేస్తే రెట్టింపు డబ్బులు వస్తాయని కొందరు వ్యక్తులు మమ్మల్ని నమ్మించి డబ్బులు కట్టించి మోసం చేశారని కర్నూలు సీతారాం నగర్ కు చెందిన నాగజ్యోతి ఫిర్యాదు చేశారు. నాభర్త చనిపోయాడు నాకు ఇద్దరు ఆడపిల్లలు నా భర్త పోలీన్ని నా మరిది అమ్మిస్తానని రిజిష్టర్ చేయించిన తర్వాత ఎక్కువ ధరకు అమ్ము కుని మాకు మాత్రం తక్కువ ధరకు అమ్మినట్లు డబ్బులు ఇచ్చి మోసం చేశాడని ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె గ్రామానికిచెందిన చంద్రిక ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ డిఎస్పీ వెంకటాద్రి లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో.. ముగ్గురు విద్యార్థులు డీబార్

- 1462 విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్తః**
ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సవత్సరం పరీక్షలు జరుగుతున్నాయి. సోమవారం జరిగిన మొదటి సంవత్సరం థియరీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డీబార్ అయినట్లు 1462 మంది గైర్హాజరయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. థియరీ పరీక్షలు జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 38,378 విద్యార్థులు ధరఖాస్తుచేసుకోగా 36,916 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలు కర్నూలులోని బాలశివ కళాశాలకు చెందిన ఓ విద్యార్థి, గూడూరు శ్రీవెంకటేశ్వర కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఫ్లయింగ్‌స్క్వాడ్ తనిఖీల్లో మాస్ కాపీయింగ్ చేస్తు పట్టుబడ్డారు. జిల్లాలోని 124 పరీక్ష కేంద్రాల్లో ఆర్ఐఓ ఐదు, డివిఇఓలు 10, హెచ్‌పిసి 5, డిఇసి 5, ఫ్లయింగ్‌స్క్వాడ్స్ 27, సిట్టింగ్‌స్క్వాడ్స్ 12, కస్టోడియన్స్ అధికారులు 29 పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీలు చేశారు. నంద్యాల డివిఇఓ సునీత ఆద్వర్యంలో జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

# దుర్గా భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు...



**గడివేముల, మార్చి20, ప్రభాతవార్త ;**
మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన గల దక్షిణ కాశీగా పేరుపొందిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో సోమవారం నాడు మాస శివరాత్రిని పురస్కరించుకుని దుర్గా సమేత భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్యామ్ సుందర్‌శర్మ, గిరిధర్‌శర్మ ఆధ్వర్యంలో దుర్గా సమేత భోగేశ్వరుడికి అభిషేక సేవా కార్యక్రమం నిర్వహించారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు దుర్గా భోగేశ్వర దేవస్థానం తరపున ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిహర కళాశాల ఏరియాలో నీటి సమస్యను పరిష్కరిస్తా - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

### - కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హామీ

**బనగానపల్లె, మార్చి20, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని యాగంటిపల్లె రహదారిలో ఎస్సార్బీసీ కాలువ పక్కనే ఉన్న హరిహర జూనియర్ కళాశాల ఏరియాలోని కాలనీవాసులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం సాయం కాలం కాలనీలో ప్రజలను కలిసి ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీకి చెందిన వైసీపీ నాయకులు మంగవరపు శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు తమకు నీటి సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇల్లు నిర్మించుకోవాలంటే కూడా ట్యాంకర్లతో నీటిని తెచ్చుకుని కట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా త్వరలోనే కాలనీకి నీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమస్యకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని స్థానిక వైసీపీ నాయకులు మంగవరపు శంకర్‌రెడ్డి, కాలనీ ప్రజలు పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామోహన్‌రెడ్డి, యాగంటిపల్లె వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంతా మా ఇష్టం..అడిగేవారెవరు..!?

**తరువాయి..** భేరానికి అంగీకరించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. అందులో భాగంగానే ముందు రోజే మునిసిపల్ అధికారులు రెవిన్యూ శాఖ ఛాందర్‌లో సిండికేట్ దారులతో సమావేశమై ఆయా మార్కెట్‌లకు ధరలను నిర్ణయంచి అంతకే వేలం పాడాలని సూచించారని వినికిడి. అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడు మీరు ఏమిచేస్తారో తెలియదు..వారిని వేలాల దరిదాపుల్లోకి రాకుండా చూసుకోవాల్సిన భాద్య మీదేనని సూచించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అందులో భాగంగానే తటస్థులను అధికార పార్టీ చోటా నాయకులు భయపెట్టి కార్యాలయం వద్దకు రాకుండా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక మునిసిపల్ అధికారులు, సిండికేట్ దారుల ముందస్తు వ్యూహం బయటకు పొక్కకుండా పక్కాగా స్కెచ్ వేసి సోమవారం మునిసిపల్ కమిషనర్ ఛాంబర్‌ను వేలాలకు వేదికగా ఎంచుకున్నారు. ఈ విషయం పాత్రికేయులకు తెలియకుండా పక్కదారి పట్టించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్లు, రెవిన్యూ అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకులకు తలొగ్గి మామూళ్లకు దాసోహామై వేలాలను నిర్వహించినా ఎన్నడూ లేని విధంగా గత ఏడాది పాట కంటే తక్కువకు పాడితే అంగీకరించేవారు కాదు. మునిసిపల్ ఆదాయాన్ని గతంకంటే కొద్దిగా పెంచుకూపోయారే తప్ప గండికొట్టించి తమ సొంతలాభం వైపే మొగ్గు చూపడం విమర్శలకు తావిస్తోంది. అన్నం పెట్టే మునిసిపాలిటీకే ప్రాధాన అధికారులు సున్నమెసి ద్రోహం చేయడంపై మునిసిపల్ సిబ్బందే విస్మయాన్ని వ్యక్తపరుస్తూ ఆగ్రహిస్తున్నారు. గతంలో వేలం పాట పాడి మునిసిపాలిటీ ఆదాయానికి భారీగా గండికొడుతున్న తీరుపై పలు పత్రికల్లో, కౌన్సిల్ సమావేశంలో బట్టబయలు చేయడంతో కొద్ది కొద్దిగా చెల్లిస్తూ వచ్చినట్లు సమాచారం.

## కొసనాపల్లిలో అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య

### – రూ.15లక్షల దాకా అప్పులు ఉన్నట్లు సమాచారం..



**వెల్దుర్తి, మార్చి20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామపంచాయతీ మజారా గ్రామమైన కొసనాపల్లిలో సోమవారం పెద్దబోడెన్న గారి లక్ష్మన్న(43) అనే రైతు ఆత్మహత్య చేసుకొని మరణించాడు. కుటుంబసభ్యుల వివరాల మేరకు తనకున్న 3 ఎకరాల పొలంతో పాటు మరో 2 ఎకరాలు కౌలుకు తీసుకొని ఆముదం, మిరపపంటను సాగుచేశాడు. గత 2 సంవత్సరాల కిందట హంద్రీలో బోరు వేసి పైపులైన్‌కోసం అప్పులు చేసి పంటలను సాగుచేసి కుటుంబాన్ని పోషించుకున్నాడు. ఆశించినస్థాయిలో పంటదిగుబడులు రాకపోవడంతో పంటకోసం తెచ్చిన అప్పులు రూ.15లక్షల రుపాయలకు చేరుకున్నాయి. ఆ అప్పులు ఏలా తీర్చాలో అంటూ తీవ్ర ఆవేదనకు లోనై ఆ అప్పులబాధ తాళలేక పురుగుల మందు సేవించి తన పొలంలోనే ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కోలుకోలేక ఆ రైతు మరణించినట్లు తెలిసింది. ఇతనికి భార్య వాసుదేవమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## దళిత ఎమ్మెల్యే పై దాడి అమానుషం

### – టీడీపీ నాయకులు



**బనగానపల్లెరూరల్, మార్చి20, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక అవుకు మెట్ట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి టీడీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నేడు దేవాలయం లాంటి అసెంబ్లీ సాక్షిగా నిరసన తెలియజేసిన టీడీపీ దళిత ఎమ్మెల్యే వీరాంజనేయులు పై దాడికి పాల్పడడం, ఆ దాడిని ముఖ్యమంత్రి ప్రోత్సహించడం దుర్మార్గమన్నారు. అదే విధంగా అసెంబ్లీ అంటే ఏమాత్రం గౌరవంలేని ఈ వైసీపీ నాయకులకు అసెంబ్లీలో ఉండే అర్హతలేదన్నారు. అలాగే ఈ దాడులు జరగడానికి ముఖ్యకారణం ఏమిటంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు టీడీపీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్ల పరిగెడుత్తుతున్నాయని, వారిలో భయం రావడంతో వచ్చే ఎన్నికల్లో కూడా మనం ఎక్కడ ఓడిపోతామోనని ఇలాంటి చేతకాని దాడులు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు డి.ఖాసీంబాబు, వార్డుమెంబర్లు వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్, టిప్‌టాప్ కలాం, కొంగని శ్రీధర్ యాదవ్, కొంగని విజయ్‌కుమార్ యాదవ్, గురువయ్య, సుబ్రహ్మణ్యం, శేఖర్, ఇమామ్, మదార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామివారికి బంగారు చిన్నగట్టు అందజేత

**కౌతాళం, మార్చి20, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారికి సోమవారం పార్లపల్లి (ఎమ్మిగనూరు) వాస్తవ్యులైన టి.నరహరిరెడ్డి సన్నాఫ్ టి.వీరారెడ్డి పది గ్రాముల (బంగారు చిన్నగట్టు) స్వామివారికి విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్‌ను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి బంగారు చిన్నగట్టు అందజేయాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందజేయడం జరిగిందన్నారు. ముమ్మందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన జెడ్పీటీసీ



**మిడుతూరు, మార్చి20, ప్రభాతవార్త ;** మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సోమవారం జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డిలు ప్రారంభించారు. ఉగాది పండగ సందర్భంగా యువత క్రీడల్లో రాణించాలని ఉద్దేశ్యంతో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చొరవతో ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా యువకులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. నిర్వాహకులకు చెడ్డపేరు తేకుండా అందరి మన్ననలు పొందేలా పోటీలు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యువకులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, ఎంపీటీసీ నాగేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, మల్లీశ్వరరెడ్డి, శేషిరెడ్డి, మల్లుశివనాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాటసాని సుంకిరెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం



**బనగానపల్లె, మార్చి20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన కాటసాని సుంకిరెడ్డి(63)గత కొన్ని రోజులుగా అనారోగ్య ంతో బాధపడుతూ నంద్యాల పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉద యం మృతి చెందడం జరిగింది. సుంకిరెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మృతుడి స్వగృ హానికి వెళ్లి సుంకిరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సుంకిరెడ్డి కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అదే విధంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, మిట్టపల్లె గ్రామ వైసీపీ నాయకులు కాటసాని పెద్ద రామ కృష్ణారెడ్డి, కలవాయి చంద్రశేఖర్‌రెడ్డి, కాటసాని ప్రకాష్‌రెడ్డి, ఎన్.నాగిరెడ్డి, కాటసాని నాగిరెడ్డి, కాటసాని చిన్న రామ కృష్ణారెడ్డి, కానాల రామసుబ్బిరెడ్డి, గుండం సురేష్ కుమార్‌రెడ్డి, గుండం సర్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు భారీ వాహనాల దారి మళ్లింపు



**బనగానపల్లెరూరల్, మార్చి20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని రెండు రోజులపాటు భారీ వాహనాలకు నందవరం మీదుగా రాకపోకలు నిలిపివేయనున్నట్లు బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు మరియు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేది శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు జరగనున్నాయని అందుకు ఈనెల 25,26తేదిల్లో భారీ వాహనాలు నందవరం మీదుగా అనుమతించబడవని వారు తెలిపారు. లారీలు, సిమెంట్ ట్యాంకర్లు, ఇతర భారీ వాహనాలు నంద్యాల మార్గం వైపు వెళ్లేవారు టంగుటూరు, పసుపరపాడు మీదుగా వెళ్లాలని తెలిపారు. బనగానపల్లె వైపు వచ్చే వాహనాలు నందివర్గం, పలుకూరు, యనకండ్ల మీదుగా బనగానపల్లెకు చేరుకోవాలని వారు సూచించారు. ఇందుకు వాహనదారులు సహకరించాలని సీఐ, ఎస్ఐలు కోరారు.

## తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై వైసీపీ రౌడీల దాడి-టీడీపీ

**గోనెగండ్ల మార్చి 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై అధికార వైసీపీ ఎమ్మెల్యేలు గూండాల మాదిరిగా దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే కళంకం, ప్రజాస్వామ్య దేవాలయం శాసనసభలోనే ఈదాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల గ్రామ సమీపంలో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, నూరఅహ్మద్, రామేష్‌నాయుడు, కులుమాల రాముడు, రామాంజినేయులు, బేతాళ బడేసాహెబ్, అడ్వకేట్ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ వైసీపీ ఫ్యాక్షన్ మూకలు అసెంబ్లీలో పాల్పడిన దుశ్చర్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే లేదు. ఈరోజు బ్లాక్ డేగా మిగిలిపోతుంది. టీడీపీకి చెందిన దళిత ఎమ్మెల్యే డాక్టర్ వీరాంజనేయస్వామి పై వైసీపీ గుండా ఎమ్మెల్యేలు దాడి చేయడం ప్రజాస్వామ్యానికే చీకటి రోజు, బ్రిటిష్ కాలం నాటి జీవో1 తేవడంపై అసెంబ్లీలో లేవనెత్తడం దళిత ఎమ్మెల్యే చేసిన పాపమ అలాగే మూడు ప్రాంతాల్లో పట్టబద్రులు వైసీపీని ఛీ కొడుతూ టీడీపీ అభ్యర్థుల్ని గెలిపించడం ఓర్చుకోలేని వైసీపీ ఎమ్మెల్యే లు తమ ఫ్యాక్షన్ మెంటాలిటిని అసెంబ్లీలోనే చూపించారు. మంత్రి అంబటి రాంబాబు వీధి రౌడి కంటే ఘోరమైన ప్రవర్తన రాజకీయాలకే కళంకం తెచ్చారని అన్నారు. టీడీపీ సభ్యులు అసెంబ్లీలో శాంతియుతంగా తమ హకు ్క అయిన నిరసన తెలుపుతుంటే, టీడీపీ వాళ్లు ఒక్కరుంటే మనం ముగ్గురం ఉన్నాం కొట్టండి అంటూ మంత్రి అంబటి రాంబాబు కేకలు వేయడంతో ఒక్కసారిగా వైసీపీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా టీడీపీ ఎమ్మెల్యేలపై దాడికి దిగారు ఇది ప్రజాస్వామ్యంపై దాడి భారత రాజ్యాంగంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార ్యకర్తలు తెలిపారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ వెంకటేశ్వర్లు, భారతం రహంతుల్లా, డా.మిన్నల్లా, చంద్ర, మదీన తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆర్థిక జీవనానికి భరోస

### – చేతి వృత్తులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది
### – శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి

**కోడుమూరు, మార్చి 20, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో ఎంతో కాలం నుంచి టైలర్ వృత్తిని కొనసాగిస్తున్న బోయ రవి అనే యువకుడు కమీషన్లతో జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి తల్లిదండ్రులు చిన్న వయస్సులోనే వారి ప్రేమలకు దూరం అయ్యాడు. అప్పటి నుంచి పట్టణంలో ఒంటరి జీవితం గడుపుతూ పేదరికాన్ని గడుపుతూవస్తున్నాడు. టైలర్ వృత్తిపై కమీషన్ల ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం గడపలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఇలాంటి పేదరిక జీవనం సాగిస్తున్న బోయ రవి గురించి స్నేహితులు కొంత మంది స్వంత కాలం మీద నిలబడేందుకు అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయం కోసం అప్పన హస్తం అందించే వారి కోసం ఎదురు చూశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి దృష్టికి తీసుకుపోయ్యారు. దీంతో ఆయన వెంటనే స్పందించి టైలర్ రవిని ఆదుకునేందుకు ముందుకు వచ్చాడు. ఈ మేరకు సోమవారం ఆయన కొత్త కుట్టుమిషన్‌ను కొనుగోలు చేసుకొని దానిని టైలర్ రవి ఇంటికి వెళ్లి కట్టుమిషన్ అందజేశారు. ఇలాంటి ఔదార్యం కల్పించిన ఎద్దుల మహేశ్వరరెడ్డిని బోయ రవి మిత్ర బృందం అభినందించారు. తన పరిస్థితిని చూసి వెంటనే ఆదుకునేందుకు ముందుకు వచ్చి భరోస ఇవ్వడంను ఎన్నటికీ మరువలేనని చెబుతూ ఎద్దుల మహేశ్వరరెడ్డికి టైలర్ రవి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సినియర్ రాజకీయ నాయకుడు కె.హేమాద్రిరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్, వెంకటేశ్వరరెడ్డి, వేణు, డ్రైవర్స్, ఓనర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు జీవరాముడు, విజయ్, విష్ణు, రాఘవేంద్ర, ప్రవీణ్, బందెనవాజ్, సిపిఐ నాయకులు రాజు, నాగరాజు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన కుడా చైర్మన్ కోట్ల హర్ష



**కోడుమూరు, మార్చి 20, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ వల్లేలాంబదేవి తిరుణాలను పురస్కరించుకొని ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆయన అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ప్రారంభించిన కబడ్డీ పోటీలను కోట్ల హర్ష తిలకించారు. ఈ పోటీలకు జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ఇక్కడ నిర్వహిస్తున్న గ్రామీణ పోటీలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బరుసు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.40వేలను కోట్ల హర్షయూత్ వారు అందజేస్తున్నారు. అలాగే రెండవ బహుమతిగా రూ.30వేలను కోడుమూరు సింగిల్ విండో అధ్యక్షుడు బి.క్రిష్టారెడ్డి, క్రిష్ణాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డిలు అందజేస్తున్నారు. మూడవ బహుమతిగా రూ.10వేలను కోడుమూరు మండల ఉపాధ్యక్షుడు విజయ్‌రెడ్డిలు అందజేస్తున్నారు. ఈ ఆటల పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఆలయ కమిటీ వారు భోజనవసతిని కల్పించారు. అదే విధంగా ఈ నెల 21న మహిళలకు ముగ్గుల పోటీలు, అదే రోజు రాత్రి రేలా.. రే... రేలా...., ఈ నెల 22న రాత్రి ఆకాశంలో హరివిల్లు, డ్యాన్స్ బేబి డ్యాన్స్ పోటీలను, 23న పొటేళ్లతో పందెం పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, వైకాపా నాయకులు వర్కూరు ఈశ్వరరెడ్డి, జీతూరి ప్రవీణ్ కుమార్, జీతూరి ప్రసాద్, రవికుమార్‌రెడ్డి, రమేష్‌నాయుడు, డీలర్ క్రిష్ణారెడ్డి, సాలప్ప, సోమన్న, బి.వెంకటేశ్వర్లు, కరెంట్ మల్లారెడ్డి, రవిశంకర్, జగదీష్, కాశన్న రవికుమార్, శ్రీనివాసులు, కబడ్డీ న్యాయనిర్ణేత మార్టిన్ బాబ్జీ, దీప్తి వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ చైర్మన్ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహార చెక్కులు పంపిణీ

**వెలుగోడు, మార్చి20, ప్రభాతవార్త :** వెలుగోడు అటవీ పరిధిలోని కొత్తరామాపురం, బానుముక్కల గ్రామానికి చెందిన 7మంది రైతుల పంటపొలాల్లో అటవీ పందులు, జంతువుల దాడితో నష్టపోయిన పంటపరిహార చెక్కులను సోమవారం వెలుగోడు అటవీ అధికారి ఎం,ఏ ఖాన్‌పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండు గ్రామానికి చెందిన 7మంది రైతులు వెంకటేశ్వర్లు, సుగునమ్మ, వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ, శ్రీనివాసులు, రవణమ్మలకు చెందిన7.41 ఎకరాలలో వేసిన మొక్కజొన్న పంటను అటవీ జంతువు దాడి వల్ల నష్ట పోవడం జరిగిందన్నారు. అ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం క్రింద రూ. 44,460 మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎంఎ ఖాన్ నూతనంగా వెలుగోడు అటవీక్షేత్రాధికారి అయన గతంలో విజిలెన్స్ విభాగం పని చేశారని అటవీ శాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు వెలుగోడు అటవీశాఖ అధికారిగా భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అటవీ సంపదతో పాటు జంతువులను సంరక్షణలో అటవీశాఖ సిబ్బందితో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఎక్కడైన వన్యప్రాణులకు హని చేస్తున్నట్లు సమాచారం తెలిసి వెంటనే తెలపాలన్నారు. అలాగే వేసవి కాలం కాబట్టి పారెస్టు రహదారి వెంట ఎక్కడైన మంటలు వుంటే సమాచారం అందించి అటవీని సంరక్షణలో పాలుపంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు శివనాగయ్య, శ్రీనివాసులు, ఎఫ్‌బీఓ శ్రీనివాసులు, ఏబీఓ వెంకటేశ్వర్లు, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారుల పనితీరుపై కలెక్టరు ప్రశంసలు



**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్తః** పశ్చిమ రాయలసీమ, ఉపాధ్యాయ పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాఫీగా నిర్వహించి విజయవంతం చేశారని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూనన అధికారులను అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో మాట్లాడారు. జేసి మొదలుకొని కిందస్థాయి ఉద్యోగి వరకు ఎన్నికలకు సంబంధించి అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా నిర్వహించి పోలింగ్ ప్రక్రియను పూర్తి చేశార న్నారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ఎన్నికల ప్రక్రియ సాఫీగా చేశారన్నారు. కౌంటింగ్ సమయంలో కూడ నంద్యాల జిల్లాకు సంబంధించి అన్ని ఫారంలు ట్యాలీ అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల తంతు భవిష్యత్తులో జరిగే ఎన్నికలకు రిహార్‌ల్స్‌గా ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికలు కూడ పారదర్శకంగా నిష్పక్షపాతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టరు అధికారులకు సూచించారు.

## అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేరు

**కొత్తపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:** అంగన్వాడీల సమస్యలను పరిష్కారించాలని కోరేందుకు సిఐటియు ఆధ్వర్యంలో ఛలో విజయవాడ చేపట్టిన అంగన్వాడీలను అక్రమంగా అరెస్టులు చేయడం దారుణమని దీంతో ఉద్యమాలను ఆపలేరని ఏపి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్‌యూనియన్, సి.ఐ.టి.యు.నాయకులు తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సంధర్భంగా శ్రీదేవి, నాగమణి, మంజుల, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు మాట్లాడుతు జగన్‌మోహాన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే ఏపిలో ఎక్కువ వేతనాలు ఇస్తానని హామ ఇచ్చారని, అధికారం చేపట్టాక కేవలం ఒక వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి సంక్షేమ పథకాలు దూరం చేశారని, రకరకాల యాప్‌లతో అంగన్వాడల పని భారాన్ని పెంచి మానసిక ఒత్తిడీలకు గురి చేస్తున్నారని, జీఓ నెంబర్ 1ని తెచ్చి ప్రజలు నిరసన చేసే హాక్కును కాలరాస్తున్నారన్నారు. అంగన్వాడీలను బస్టాండులో, రైల్వేస్టేషన్లలో దేశ ద్రోహులను అరెస్టు చేసినట్లుగా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మదేవి, శేషమ్మ, మరియమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. టిడిపి విజయం వైకాపాకు చెంపపెట్టు

### – టిడిపి మాజీ ఎల్ఎల్‌సి, మండల ఉపాధ్యక్షుడు

**నందవరం, మార్చి 20, ప్రభాతవార్తః** రాష్ట్రంలో జరిగిన ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం రాక్షసపాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి చెంపపెట్టు అని గుర్తుంచుకోవాలని. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం తథ్యమని మాజీ ఎల్ఎల్సీ డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి, టిడిపి నందవరం మండల ఉపాధ్యక్షులు ఖాసీంవలిలు అన్నారు. సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చదువుకున్న యువత, నిరుద్యోగులు అలోచనతో ఓటువేయడం జరిగిందన్నారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొని టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి విజయాన్ని చేకూర్చినందుకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలన, అవినీతి పాలనకు విద్యావంతులు, ఉపాధ్యాయులు ఓటుతో తగిన బుద్ది చెప్పారు. ఎన్నికలకు ఓటర్లకు డబ్బులు పంచడం దగ్గర నుంచి ఎన్నికల రోజు ప్రతిపక్ష పార్టీ నాయకులను గృహనిర్బంధాలు చేసినా, ఓట్ల లెక్కింపు కేంద్రంలో వైకాపా గుండాలు చొరబడినా చివరికి తెలుగుదేశం పార్టీ విజయాన్ని అపలేకపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి తెలుగుదేశం నాయకుడు, కార్యకర్త కష్టపడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడును, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బి వి జయనాగేశ్వర్‌రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో ఎమ్మిగనూరు మండల మైనార్టీ అధ్యక్షులు కోటేకల్ ఖాజా, టిడిపి యువ నాయకులు సోగనూరు జగదీష్‌లు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు- సీఐటీయు

**బేతంచెర్ల, మార్చి20, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ వర్కర్స్ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అరెస్ట్ చేయడంతో ఉద్యమాలను ఆపలేరని సీపీఎం మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వైఎస్ గుల్జర్ బీ, సీఐటీయు మండల కార ్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక పాతబస్టాండ్ నందు అంగన్‌వాడీ వర్కర్స్ అరెస్ట్‌ను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ న్యాయమైన నెలకు రూ.26వేల వేతనం, ఫేసియల్ యాప్ రద్దు, 300 జనాభా కలిగి మినీ అంగన్‌వాడీ సెంటర్లను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించాలని తదితర డిమాండ్లను సాధించుకునేందుకు ఛలో విజయవాడ కార్యక్రమానికి వెలుతున్న అంగన్‌వాడీలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. ప్రభుత్వం పోలీసులచేత అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్ నారాయణమ్మ, తులసి, సంతోశమ్మ, పలువురు అంగన్‌వాడీ వర్కర్స్, కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

### – ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న

**ఆదోనిలీగల్, మార్చి20, ప్రభాతవార్త ;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఉపాధ్యాయ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీ కౌంటింగ్ ఫలితాలపై 50 శాతం పైగా ఓట్లు వస్తే గెలుపు పద్ధతిలో కాకుండా ఎవరికి వచ్చిన ఓట్లు వారికే తప్పా ఇతరులకు బదలాయింపు చేయకూడదని కోరుతూ ఎన్నికల సంఘానికి ఎఫర్యాదు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటును నీతినిజాయితీగా వేసిన అభ్యర్థికి కాకుండా మరో అభ్యర్థికి బదలాయించడం అనేది ఓటర్లను పోటీలో ఉండే కొంతమంది అభ్యర్థులకు వచ్చిన ఓట్లను వేరే వారికి బదలాయింపు పరోక్షంగా అమ్ముకోవడం అవుతుందని తెలిసి కూడా నీచమైన సంస్కృతిని తొలగించి పోటీలో ఉన్న అభ్యర్థులకు వచ్చిన ఓట్లను మాత్రమే పరిగణలోకి తీసుకునే పద్ధతి పెట్టాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు గుడిసె శివన్న తెలిపారు. ఎన్నికల్లో తమకు కావాల్సిన అభ్యర్థులకు లేక పార్టీలకు వేసిన ఓట్లను వేరే పార్టీలకు వేరే అభ్యర్థులకు బదలాయించడం అనేది చాలా నీచమైన చర్య, ఎన్నికల సంఘమే ఓట్లు అమ్మకానికి ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. ఇది ఓటర్లను అభ్యర్థులు ఇతరులకు అమ్మే అవకాశం ఉంది కాబట్టి ఎక్కువ మంది పోటీకి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల తరహాలో ఎన్నికలు జరిగేలా చూడాలని గుడిసె శివన్న ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అనైతిక కలయిక - అప్రజాస్వామిక గెలుపు

**కర్నూలు విద్య, మార్చి 20, ప్రభాతవార్తః** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో అన్ని రకాల అధికార దుర్వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడిందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు చెల్లించే చందాలతో సంఘాలను నడుపుకుంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కానికి ఎటువంటి ఉద్యమాలు చేపట్టకుండా, అధికార పార్టీకి, ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాలకు అనైతికంగా వత్తాసు పలికి విజయం మాదే అని ఒక సంఘం అనడం అప్రజాస్వామికమని, హాస్యాస్పదమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత ్వం కుట్రలు, కుతంత్రాలతో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనతో 12 వేల ప్రైవేట్ ఉపాధ్యాయుల బోగస్ ఓట్లు నమోదు చేసుకొని డబ్బులు పంపిణి చేసిందని వ్యాఖ్యానించారు. అర్హతలేని ప్రైవేట్‌ఉపాధ్యాయులను ఓటర్లుగా నమోదు చేసి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను తప్పుదోవ పట్టించిందన్నారు. విలువలు లేని విజయంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులలోని అసంతృప్తి రెట్టింపు అయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఉపాధ్యాయ సంఘాలు ఎదురుచుస్తున్నాయన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ఉపాధ్యాయ సంఘాలు రెట్టింపు ఉత్సాహంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదాసిర్ అహమ్మద్, రాష్ట్ర కౌన్సిలర్ జి నాగరాజు, గోవిందు, వెంకటరాముడు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలకు సత్వరమే పరిష్కారం



**కర్నూలు మున్సిపల్, మార్చి 20, ప్రభాతవార్త:** స్పందనలో వచ్చిన అర్జీలకు సత్వరమే పరిష్కారానికి కృషిచేస్తామని నగర పాలక సంస్థ కమిషనరు ఏ భార్గవతేజ అన్నారు. సోమవారం కర్నూలు మున్సిపల్ హాల్ నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులకు పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ హామి ఇచా ్చరు. ఈసందర్భంగా ఆర్జీదారులు కొత్తపేట వాస్తవ్యులైన శ్రీదర్ తమ గృహం సమీపంన ఉన్న రోడ్డు అక్రమణకు గురైందని దానిపై తగు చర్యలు తీసుకోవాలని కమిషనరును కోరారు. రామప్రియ నగర్‌కు చెందిన జ్ఞాన ప్రసన్న తమ వీధి నందు తాగునీటి సరఫరా సక్రమంగా లేనందున చాల ఇబ్బందులు పడుతున్నామని వీలైనంత త్వరగా ఈసమస్యకు పరిషాకరం చూపాలని కమిషనరును కోరారు. అలాగే టెలికం నగర్‌కు చెందిన యాకబ్, ఇతరులు తమ వీధి యందు సరైన రోడ్డు వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ లేనందున తాము ఎనో ్న ఇబ్బందులు పడుతున్నామని సత్వరమే తగు చర్యలు తీసుకొని సమస్యకు పరిష్కారం చూపాలని కమిషనరును కోరారు. పార్థసారధినగర్‌కు చెందిన రాజగోపాల్ ఇతరులు తమ కాలనీ యందు తాగునీటి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీలైనంత త్వరితగతిన సమస్య పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ శేషసాయి, ఇంచార్జీ సిటి ప్లానర్ మోహన్‌కుమార్, మేనేజర్ చిన్నరాముడు, ఆర్వో జునీద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా - చల్లా విఘ్నేశ్వరరెడ్డి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న చల్లా విఘే ్నశ్వరరెడ్డి

**అవుకు, మార్చి20, ప్రభాతవార్త:** అవుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని చల్లా విఘ్నేశ్వరరెడ్డి తెలియజేశారు. సోమవారం చల్లా విఘ్నేశ్వరరెడ్డి అవుకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకువచ్చిన ముఖ్యమైన విషయాలు బాలికల పాఠశాల వెనుక గోడ నిర్మాణం, పాఠశాల డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణకు డస్ట్‌బిన్లు, విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల స్పోర్ట్స్, గేమ్స్ కిట్స్ మరియు విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ వెంటనే ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాల అభివృద్ధి కొరకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టిన పట్టభద్రులు



టిడిపి విజయం సాధించినందుకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

**కర్నూలు న్యూసిటి, మార్చి 20, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టిన పట్టభ ద్రులకు, టిడిపి నాయకులకు తెలుగుదేశం బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, బిసిసెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, సుంకయ్య, మదు, మహేష్, మల్లిఖార్జున కోదండ రామయ్య, బాలరంగన్నలుపాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కర్నూలులో వైయర్ఆర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ ఈప్రభుత్వంలో పూర్తిగా ఎన్నికలు అంటే హాస్యస ్పదంగా తయారు చేశారని ఎమ్మెల్సీ ఎన్నికల విజయానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తి, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర స్ఫూర్తితోనే ఈఘనవిజయం దక్కిందని పేర్కొన్నారు. ఈఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించినా నిరుద్యోగులు, ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ తరుపున నిలబడి భారీ విజయాన్ని అందించడం జరిగిందన్నారు. దీనిని బట్టి జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు డా.కంచర్ల శ్రీకాంత్‌కు, వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలి



డా.జి.రామకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల టెక్కె, మార్చి 20, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకతను వెలికితీయడంలో బాష్యం పాఠశాల ఎల్లవేళల ముందుంటుందని పాఠశాల జడ్ఇఒ అనిల్‌కుమార్, డివిజన్ ఇంచార్జీ రవివర్మ, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి బాష్యం పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిచారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో అన్ని రంగాల్లో ప్రోత్సహిసు ్తన్న బాష్యం పాఠశాల యాజమాన్యం ఎంతో అభినందనీయులు అన్నారు. అనంతరం డా.జి.రామకృష్ణారెడ్డిని పాఠశాల అధ్యాపక బృందం శాలువకప్పి సన్మానించారు. 2022 విదా ్యసంవత ్సరంలో వివిధ రంగాల్లో నిర్వహించిన పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి విజేతలుగా నిలువడం సంతోషకరం అన్నారు. ఈసందర్భంగా పోటీలలో ప్రతిభచూపిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈకార్యక్రమంలో నృత్యదర్శకులు మహేష్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే అదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**నంద్యాల టెక్కె, మార్చి 20, ప్రభాతవార్త:** ఈనెల 15వ తేది రాత్రి కురిసిన అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులను తక్షణమే అదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం రఫీలు మాట్లాడుతూ అకాల వర్షాలతో అరటి, మిరప, ఆముదం, మొక్కజొన్నలతో పాటు ఉద్యానపంటలు తీవ్రంగా నష్టపోయాయి. పొలాల్లో వడగండ్ల వర్షం కురియడం వల్ల కల్లాల్లో ఉన్న మిరప పంట పూర్తిగా తడిసిపోయిందని, చెట్లకు ఉన్న కాయలు నేలరాలయని కోత దశకు వచ్చిన కోట్లాది రూపాయలు విలువచేసే అరటిపంట పూర్తిగ నేలమట్టం కావడంతో పంటలన్ని వర్షార్పణం అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు ఐదు వేల హెక్టార్లలో పంటనష్టం జరిగిందని 700 గొర్రెలు మృతిచెందినట్లు అధికారులు ప్రాధమిక అంచనా వేశారని దీనిపై తక్షణమే స్పందించి రైతాంగాన్ని అదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప, ఐఎఫ్‌టియు డివిజన్ అధ్యక్షులు ఎస్ మహామ్మద్, కార్మిక సంఘం డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్ ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి - ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి, మార్చి20, ప్రభాతవార్త :** రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాష ఆర్‌బికె సిబ్బందికి సూచించారు. మండలంలోని గొవర్ధనగిరి, శ్రీరంగాపురం, బింగిదొడ్డి ఆర్‌బికె కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ఆర్‌బికె సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆర్‌బికెలో అమలు అవుతున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పప్పుశనగ దిగుబడులను కనీస మద్దతు ధర రూ.5336 ప్రభుత్వానికి అమ్మదలచిన రైతుల వివరాలను నమోదు చేయాలని ఆర్‌బికె సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో విద్యార్థి మృతి



**పగిడ్యాల, మార్చి 20, ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్సీకాలనీకి చెందిన బిట్రా చెన్నమ్మ సురేష్ దంపతుల రెండ కుమారుడు సన్ని (12) సోమ వారం మృతి చెందారు. సన్నిఅనా రోగ్యానికి గురికావడంతో శనివారం చికిత్స నిమిత్తంకర్నూలు అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సన్నిమృతి చెందడంతో ఎస్సీకాలనీలో విషాదచాయలు అలుము కున్నాయి. మృతి చెందిన సమాచారం తెలియడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు, ఉపాధ్యాయులు సన్ని స్వగృహానికి వెళ్లిసన్నిమృతదేహానికి పూలమాలువేసి నివాళ్లుఅర్పించారు. సన్నిమృతికి సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు తమప్రగాఢసానుభూతి ప్రకటించారు. పాఠశాల తరుపున రూ. 5000లు, అర్థికసహాయం అందించారు. వైకాపా నియోజక వర్గం యువజననాయకులు మాజీ ఎమ్మెల్యే ఎక్కదేవి ఐజయ ్య కుమారుడు ఎక్కలదేవి చంద్రమౌళి సన్నికుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేస్తూ రూ.5000లుఅర్థిక సహాయం అందించారు. అదేవిధంగా పెరుమాల జయన్న రూ. 3000లు అర్థిక సహాయం అంధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, నాగన్న, తోకల పీతాంబరరెడ్డి, గంధం ఉశేనమ్మ, జెడ్పీపాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మూడు నూతనంగా పాలిటెక్నిక్ కళాశాలలకు అనుమతి

### - నంద్యాల జిల్లాలోని బేతంచెర్లలో ఏర్పాటు

**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో నూతనంగా స్కిల్స్ డెవలప్‌మెంట్ చేయడం కోసం వారిలో శిక్షణతో సాంకేతిక విద్య ద్వారా వారు ఉన్నతస్థాయికి ఎదగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 3 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను మంజూరు చేస్తు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ సౌరబ్‌గౌర్ ఉత్తర్వులు సోమవారం జారీచేశారు. అందులో నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల, అనంతపురం జిల్లాలో గుంతకల్లు, వైయస్ఆర్ కడప జిల్లాలో మైదుకూరులో ఈప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశారు. బేతంచెర్ల కళాశాలకు రూ.3049.94 లక్షలతో డిప్లొమో ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులను, గుంతకల్లులో మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, డిప్లొమో అండ్ సివిల్ ఇంజనీరింగ్ కోర్సులకు రూ.3474.27 లక్షలతో, మైదుకూరులో రూ.3497.99 లక్షలతో డిప్లొమో ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, మెటలాజికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో వచ్చే ఏడాది అడ్మిషన్లకు ఏర్పాట్లు చేయాలని ఆ ఉత్తర్వుల్లో అదేశిస్తు ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## పారిశుద్ధ్య పనులు చేపట్టి సర్పంచ్ పల్లె నాగమణి



బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న సర్పంచ్ నాగమణి

**బండిఆత్మకూరు, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులభారీన పడకుండా ఉండాలని సర్పంచ్ నాగమణి కోరారు. మండలంలోని వెంగల్‌రెడ్డి పేట గ్రామంలో సర్పంచ్ ఆధ్వర ్యంలో సోమవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని మురుగుకాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా పారుదల అయ్యేవిధంగా పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించి గ్రామంలోని అన్ని వీధుల్లో సున్నం, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. త్రాగేనీటి ట్యాంకును శుభ్రం చేసి గ్రామంలో వెలగని బల్బుల స్ధానంలో రిపేరు చేయించి విద్యుత్ బలు ్బలు వేశారు. ఈసందర్భంగా సర్పంచు పల్లె నాగమణి మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పల్లె సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెదేపా ఎమ్మెల్యేలపై దాడి అప్రజాస్వామికం



**నంద్యాల టెక్కె, మార్చి 20, ప్రభాతవార్త:** ఏపీ అసెంబ్లీలో తెదేపా ఎమ్మెల్యేలపై వైకాపా ఎమ్మెల్యేలు దాడిచేయడం అప్రజాస్వామికం అని రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాస్, రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబువలి, కౌన్సిలర్ నాగార్జున, నాయకులు సగినాల తిమ్మయ్యలు పేర్కొన్నారు. సోమవారం బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎమ్మెల్యేలపై దాడిని నిరసిస్తు నినాదాలు చేశారు. ఈసందర్భంగా తెదేపా నాయకులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పాలనలో ఎమ్మెల్యేలపై దాడులు చేయడం వారి దురదృష్టకరమని నిండుసభలో జీఓనం.1పై గళం వినిపిస్తున్న దళిత ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి, సీనియర్ నాయకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై దాడిచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా ఇలాంటి దాడులు ఖండించాలని, ఎమ్మెల్యేలపై దాడిచేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఘటనకు సంబంధించిన విడియోను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో తెదేపా నాయకులు చెన్నయ్య, శేఖర్, సునీల్, మస్తాన్ బాబా, వినయ్, సుబ్బరాయుడు, దస్తగిరి, మద్దిలేటి చలపతి తదివతరులు పాల్గొన్నారు.

## ఉగాది పండగ సందర్భంగా పొట్టేళ్ల పోటీలు

**మిడుతూరు, మార్చి20, ప్రభాతవార్త ;** మండలంలోని పైపాలెం గ్రామంలో ఉగాది పండగ సందర్భంగా ఈనెల 23వ తేదీన పొట్టేళ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సోదరులు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి దాతలు మొదటి, రెండు, మూడవ బహుమతులుగా మర్రి రామేశ్వరుడు రూ.10 వేలు, బస్తిపాడు మద్దిలేటి రూ.6 వేలు, పిక్కిలి రామకృష్ణ రూ.4 వేలు నగదును అందజేయనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## సచివాలయాల్లోనే అదారు అప్‌డెట్



**కోవెలకుంట్ల, మార్చి 20, ప్రభాతవార్త :** అదారు కార్డు అప్‌డెట్‌తో పాటు నూతన కార్డు కోసం, అలాగే తప్పులు సరిదిద్దముడము గతంలో ఎన్నో ఇబ్బందు పడేవారు కాని సోమవారము నుండి అయా పల్లెలోని సచివాలయాల్లోనే అదారు కార్డు అప్‌డెట్ చేస్తున్నారు. అందులోఓ బాగంగా సోమవారము కోవెలకుంట్ల మండలంలోని 4వ సచివాలయంలోఅదారు కేంద్రాన్ని ఏర్పాట్లు చేశారు దీనితో అక్కడికి చాలా రాక పోయిన 10 మంది తమ అదారు కార్డును అప్‌డెట్ చేయించుకున్నారు. అలాగే రేవనూరు లింగాల గ్రామాల్లో అదారు సెంటరు ఏర్పాటు చేయగా అక్కడి రేవనూరు 31మంది లింగాల గ్రామంలో 21మంది తమ అదారు కార్డులను అప్‌డెట్ చేయించుకున్నారని అయా కేంద్రాలు అదికారులు చెప్పారు.

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT HYDERABAD
O.S. No. 2983 OF 2022
Between:
**Smt. Sunitha Singh** ...Plaintiff
And
**D. Dastagiri** ...Defendant
To,
**Sri. D. Dastagiri,** S/o D. Dastagiri, Aged 51 years, Occ: Business, R/o H.No.4-47, Kanalapalle (V), Gosapadu (M), Kurnool District 518502, Andhra Pradesh.
...Defendant
Take notice that the above case in O.S.No. 2983 of 2022 filed by the Plaintiff for recovery of money of Rs.14,83,500/- is posted to 19.04.2023 before the above mentioned court for your appearance.
Therefore, you please appear before the said court on 19.04.2023 at 10.30 A.M. either in person or through an Advocate, otherwise the matter will be decided in your absence.
(By Order of the Court)
Sd/- M/s. K. Ravinder Reddi
Advocates
# 3-4-875/5, Barkatpura, Hyderabad-27.
Counsels for the Plaintiff

## 'ఉపాధ్యాయుడి రచనకు జాతీయ పురస్కారం ..'



**కొలిమిగుండ్ల, మార్చి 20, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుడిగా సమాజానికి సేవలందిస్తూనే రచన పట్ల తనకున్న ముక్కువతో అనే కవితలు, కథలు రచించి అందరి మన్ననలు పొందుతున్నారు ఉపాధ్యాయుడు సత్తెనపల్లి బాబు. కడప జిల్లా జమ్మలమడుగు వాస్తవ్యులైన సత్తెనపల్లి బాబు కొలిమిగుండ్ల మండలం నాయినిపల్లె గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక పురస్కారాలు అందుకున్న ఆయన తాజాగా ఈనెల 19న కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్యసాహిత్య, సామాజిక, సాంస్కృతిక సంస్థ అందించిన ఉగాది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఉపాధ్యాయుడు సత్తెనపల్లి బాబు రచించిన 'బసవ పురాణం ఒక పరిశీలన' అనే కవితా సంపుటికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్యథిధిగా హాజరైన సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా బాబు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కాగా ఆయన ఇప్పటికే శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం తుమాటి దోనప్ప పలనాడు గోల్డ్ మెడల్ సైతం అందుకున్నారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com
**NOTICE INVITING E-TENDER**
National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Soyabean: JS 335/ JS 9305, KDS 726 & KDS 753 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document canbe downloaded from website **https://indiaseeds.enivida.com from 23.04.2023, 13.00 hrs**. The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 14.04.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 14.04.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.
No. 1(23)/Mktg(Soya) /NSC-HYD/2022-23/
Date: 20.03.2023
Regional Manager
National Seeds Corporation
Secunderabad

# స్పందన అర్జీలపై ప్రతిరోజు సమయం కేటాయించండి -జిల్లా కలెక్టరు



**నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రజల సమస్యలు తమ సమస్యలుగా భావించి సానుకూల దృక్పదంతో అర్జీలను పరిష్కరించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్యతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉన్నతాధికారులు ఆర్జీలు స్వీరించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందన ద్వారా స్వీకరించిన ప్రతిదరఖాస్తును సీరియస్‌గా తీసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రతిరోజు అరగంట పాటు స్పందన సమస్యలపై దృష్టిసారిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అర్జీదారులకు సంతృప్తికర రీతిలో పరిష్కరించకపోతే మళ్లి రిఓపెన్ అయ్యే అవకాశం ఉందని ఖచ్చితంగా పరిస్కారం లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని, వార్త పత్రికల్లో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తల క్లిప్పింగ్‌లపై వెంటనే స్పందించి రిజాయిండర్ ఇవ్వాలని కలెక్ట్టరు అధికారులను అదేశించారు. మహానంది మండలం గోపవరం నివాసి కవిత తను పేదదానిని అని సర్వేనం.680/2బి1లో 80 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని నాకు కొంత భూమిని కేటాయించాలని కోరారు. పుసులూరు గ్రామ నివాసి రోస లీలమ్మ తనభర్త ఎస్జీటి ఉపాధ్యాయునిగా పనిచేస్తు అకస్మికంగా మరణించారని పెన్షన్ ప్రతిపాదనలో ఫ్యామిలీ పెన్షన్ ఏవరికి ఇవ్వాలో రాయలేదని దీని కారణంగా ఇంతవరకు పెన్షన్ రాలేదని దయచేసి పెన్షన్ ఇప్పించాలని కోరారు. ఉయ్యాలవాడ మండలంలో దళిత కుటుంబానికి చెందిన 20 మంది పేదలు తమ ఎలాంటి భూములు లేవని ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో తలా ఒక ఎకరా మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : ఈఓ లవన్న



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి20, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు జరుగుతున్న నేపధ్యాంలో ఆదికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని దేవస్థానం కార్యనిర్వహణాదికారి సుద్దకుంట లవన్న ఆదేశించారు. కాగా సోమవారంనాడు ఉగాది ఏర్పాట్లపై సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో కలియతిరిగారు. ఈ క్రమంలోనే వారు మాట్లడుతూ భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అన్ని విభాగాల అధిపతులు, పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు తమ సిబ్బందిని సమన్వయ పరుస్తూ ఆయా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. క్షేత్రపరిదిలో అన్ని వైపుల మంచీనిటి ఏర్పాట్లు ఉండాలని అన్నారు. అదే విధంగా భక్తుల రద్ది అధికంగా ఉంటున్నా కారణంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందిగా కొనసాగించాలన్నారు. దుఖాణాదారులు ఆయా వస్తువులను అధికరేట్లకు విక్రయించకుండా ఎప్పటికప్పుడూ తగు తనిఖీలు చేస్తుండాలని రెవిన్యూ విభాగంను ఆదేశించారు. కేంద్రాలలో సేవలు అందిస్తున్న స్వచ్చందసేవకులు భక్తులు అడిగిన సమాచారాన్ని వివరంగా తెలియజేస్తుండాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఈఓ దేవస్థానం చేసిన అయా ఏర్పాట్లపై భక్తుల అబిప్రాయాలను తెలుసుకున్నారు.

## లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, మార్చి20, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో 17వ విడత సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా 13 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తమ నివాసం వద్ద పంపిణీ చేశారు. 13మంది లబ్దిదారులకు రూ.16,35,000ల చెక్కులు రాగా వాటిని లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధ్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 872మంది లబ్దిదారులకు రూ.4,90,01,500లు విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిధిలో ముఖ్యమంత్రి 3224 వ్యాధులను చేర్చినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిధిలో లేని వారికి వైద్యచికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటే పేదలకు ఆర్థిక పరిస్థితి అడ్డంకిగా ఉండేదని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం పేదలకు వైద్యచికిత్సలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని కొనసాగిస్తున్నారని అదే విధంగా వైద్యరంగానికి పేదపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, కంపమల్ల లోకేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి దేవరకొండ పెద్ద శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజశేఖర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



చల్లా రాజశేఖర్‌రెడ్డిని పరామర్శిసున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**అవుకు, మార్చి20, ప్రభాతవార్త:** అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం చల్లా రాజశేఖర్‌రెడ్డి స్వగృహం నందు పరామర్శించారు. చల్లా రాజశేఖర్‌రెడ్డి గత కొన్ని రోజులుగా ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయి అవుకు స్వగృహానికి రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చల్లా రాజశేఖర్‌రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చల్లా రాజశేఖర్‌రెడ్డి త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాక్షించారు. అలాగే చల్లా విఘ్నేశ్వరరెడ్డి, చల్లా విజయ్ భాస్కర్‌రెడ్డిలను కలుసుకుని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు చోట్ల తృటిలో తప్పిన ప్రమాదాలు




అదుపుతప్పి మట్టికుప్పలోకి దూసుకెళ్లిన విద్యార్థి బస్సు

**బేతంచెర్ల, మార్చి20, ప్రభాతవార్త:** బేతంచెర్ల నుండి బనగానపల్లె వెళ్లు రహదారిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద, బేతంచెర్ల నుండి కర్నూలు వెళ్లు రహదారిలోని గోరుమానుకొండ మెట్ట వద్ద రెండు వాహనాలు అదుపుతప్పిన ఘటనలో పెనుప్రమాదాలు తప్పాయి. బనగానపల్లెకు వెళ్లే ఆర్టీసీ విద్యార్థి బస్సు బేతంచెర్ల నుండి ఉదయం 7.30గంటలకు బయలుదేరి వెలుతుండగా కస్తూర్బా పాఠశాల వద్ద బస్సు బ్రేకులు ఫెయిలై అదుపుతప్పింది. డ్రైవర్ చాకచక్యంతో మట్టి కుప్పల వైపు బస్సును నడపడంతో నిలిచిపోయింది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులకు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. అలాగే బేతంచెర్ల నుండి కర్నూలు వైపు వెలుతున్న కారు గోరుమానుకొండ మెట్ట వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న రాళ్లగుట్టలోకి తీసుకువెళ్లింది. ఇందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. రెండు ఘటనల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

## బైక్ పై నుండి పడి మహిళ మృతి



**సిబెళగల్, మార్చి20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోలకల్ గ్రామ సమీపంలో బైక్ నుండి మహిళ పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వడ్డె రామాంజనేయులు కుమారుడు వడ్డె చంటెన్నకు ఆదోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మల్లేశ్వరికి ఇచ్చి వివాహం జరిపించారు. కాగా చంటెన్న దంపతులు పొలం వేసి పంటలు నష్టపోవడంతో జీవనోపాధి కోసం కర్నూలులో పనులు చేసుకుంటే జీవిస్తున్నారు. అయితే ఉగాది పండుగను పురస్కరించుకుని చంటెన్న దంపతులు స్వగ్రామమైన సిబెళగల్‌కు బైక్ పై బయలుదేరారు. అయితే వీరి ద్విచక్రవాహనం సిబెళగల్ మండలంలోని పోలకల్ గ్రామం చేరుకుని అక్కడున్న స్పీడ్ బ్రేక్‌ను ఎక్కించడంతో వెనుక కూర్చుకున్న మల్లేశ్వరి అదుపుతప్పి కిందపడి గాయాలు అయ్యాయి. దీంతో భర్త చంటెన్న చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ మల్లేశ్వరి(31) కోలుకోలేక మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## సి.యం.ధిష్టిబొమ్మ ధగ్దాన్ని అడ్డుకున్న పోలీసులు



**నందికొట్కూరు, మార్చి 20, ప్రభాతవార్త:** అసెంబ్లీలో టి.డి.పి.ఎమ్మెల్యేలపై అధికార పార్టీ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి దిష్టి బొమ్మను ధగ్దం చేయడానికి సిద్దం కావడంతో ఎస్సై ఎన్.వి.రమణ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకోవడంతో కొంత ఉధ్రిక్తత పరిస్థితి నెలకొంది. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఐటిడిపి ముర్తుజావలి, తెలుగుయువత జిల్లా సహాయ కార్యదర్శి మద్దిలేటి, మైనార్టీ సెల్ షకీల్ అహ్మద్, ఎస్సీ సెల్ జయసూర్య మాట్లాడుతు అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలైన వీరాంజనేయులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై అధికార పార్టీ ఎమ్మెల్యేలు దాడి చేయడం ధుర్మార్గం అని, ప్రశ్నిస్తే దాడులు చేయడం అధికార పార్టీకి తగదని, ఇటవలే జరిగిన పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కారించిన ఇంకా దౌర్జన్యాలు ఆపడంలేదని వారు విమర్శించారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి, నిమ్మకాయయలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**కర్నూలు, మార్చి, 20, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించి అర్జీదారులకు ఊరట కలిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, అనురాధ, రమ తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు మాట్లాడుతూ స్పందన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా చూడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు మరియు లెక్కింపు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన మరియు జిల్లా అధికారుల సమన్వయంతో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించడం జరిగిందని అందుకు సహకరించిన అందరికీ డిఆర్ఓ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలకు గుర్తింపు 3 నుంచి 8 సంవత్సరాలు

### - ముఖ్యమంత్రి అంగీకారం - ఉత్తర్వులు జారీ

### - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి



**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలలకు గతంలో గుర్తింపు మూడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే రెన్యువల్ చేయించుకోవాలనే నిబంధన ఉండేదని ఆ నిబంధనను తొలగించి 3 నుంచి 8 సంవత్సరాలకోక సారి రెన్యువల్ చేసుకోవడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగీకారం తెలిపినట్లు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి తెలిపారు. శ్రీసంకల్ప స్కూల్ అధినేత సుధాకర్, పిఆర్టీయు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్రం రామపక్కీర్‌రెడ్డి, దేవనాల శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణారావులు మాట్లాడుతూ ఈవిషయాన్ని తెలిపారు. ముఖ్యమంత్రికి పది సంవత్సరాలకోకసారి రెన్యువల్‌చేయాలని కోరామని ప్రస్తుతానికి 8 సంవత్సరాలకోక సారి రెన్యువల్‌కు అనుమతి ఇచ్చారని అలాగే ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులకు సర్వీసులో చైల్డ్‌కేర్ లీవ్‌ను ఎప్పుడైనా వినియోగించుకునేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని ఎమ్మెల్సీ తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వారి సమస్యలను ఎల్లవేళలల వింటానని తెలిపారు. మొదటిసారిగా ముఖ్యమంత్రి ఆశీస్సులు అందుకొని రెండు సమస్యలు పరిష్కరించామని తెలిపారు.

## చట్టాలు అందరికి సమానమే : జియల్ నరసింహులు



**ఉయ్యాలవాడ(కోవెలకుంట్ల), మార్చి 20, ప్రభాతవార్త :** న్యాయశాస్త్రము పరిదిలో చట్టాలు అందరికి సమానమే అని సీనియర్ లాయరు జియల్ నరసింహులు అన్నారు. సోమవారము మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో రాత్రి 7.30నిమిషాలకుబార్ అసోషియేషన్ అద్యక్షులు అరికట్ల మల్లికార్జునరెడ్డి అద్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న లాయరు నరసింహులు మాట్లాడుతూ చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని అవి అందరిక సమానమే అన్నారు. అలాగే హెకోర్టు అదేశాల మేరకు కోర్టు పరిదిలో ఉచిత లాయర్లు కూడా ఉన్నారని చెప్పారు. వారి సేవలను కక్షిదారులు సద్వినియోగము చేసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు న్యాయ విజ్ఞాన సదస్సులపై అవగాహణ పెంచుకోవాలని చెప్పారు. ఇలాంటి సదస్సుల్లో పాల్గోని చట్టాల గురించి అవగాహణ పెంచుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో యస్ఐ సత్యనారాయణ, లాయర్లు తిరుపతయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి





**ఓర్వకల్, మార్చి20, ప్రభాతవార్త ;** ఈనెల 19వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దాదేపోగు సవారన్న(22) చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందినట్లు ఓర్వకల్ పోలీసులు సోమవారం విలేకరులకు తెలిపారు. దాదెపోగు సవారన్న సోమయాజులపల్లి గ్రామం నుంచి మోటార్ సైకిల్‌పై కాల్వబుగ్గ మద్దిలేటి ఇటుకలబట్టి దగ్గర వెళ్తూ ఉండగా కర్ణాటక రాష్ట్రం బీజాపూర్‌కు చెందిన రేవన్‌సిద్ధకోలి తుఫాన్ వామనం(కేఏ33ఎం 4436) వాహనం వేగంగా ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో తతీవ్రంగా గాయపడిన దాదేపోగు సవారన్నను జీజీహెచ్ ఆస్పత్రికి తరలించగా, చికిత్సల నుంచి కోలుకోలేక ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం 1;35 గంటలకు మృతిచెందాడన్నారు. మృతుడి తండ్రి కలికుండ గోకారన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఓర్వకల్ పోలీసులు తెలిపారు.

## అమ్మవారి గుడి వద్ద భక్తులకు సౌకర్యాలు



**నందికొట్కూరు, మార్చి 20, ప్రభాతవార్త:** ఈ నెల 22న ఉగాది పండుగను పురష్కారించుకొని పట్టణ సమీపంలోని సవారమ్మ దేవాలయం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం జరిగిన ఈఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పండుగ రోజు అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణ ప్రజలే కాకుండ చుట్టు ప్రక్కల వారు అమ్మవారికి తమ మొక్కుబడులు తీర్చుకునేందుకు రావడం జరుగుతుందని కావున వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండ క్యూలైన్, నీడ, నీటి ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## టీజీ భరత్‌ను సన్మానించిన మహిళా కార్యకర్తలు



టీజీ భరత్‌ను ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు న్యూసిటి, మార్చి 20, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహిళలకు చేదోడు వాదోడుగా అండగా నిలిచి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి కృషిచేసిన కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చంద్రకళ బాయి మాట్లాడుతూ భూమిరెడ్డి రామగోపాల్ ప్రచారంలో అన్ని విధాల సహకరించి మాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతిచోట మాకు తోడుగా ఉంటూ అపార్టుమెంట్లుయితేనేమి, సూ ్కల్స్, కళాశాలల్లో తిరుగుతూ, ఎక్కడైనా అటంకం అనిపించకుండా కార్యర్తల్లో ఉత్సాహాన్ని నింపి భూమిరెడ్డి విజయానికి ఎంతగానో కృషిచేశారని తెలిపారు. ఆయన ఒక కార్యకర్తలా తిరుగుతూ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి సహకరించారని కొనియాడారు. కార్యక్రమంలో చంద్రకళాబాయి, ఆశలత, సంజీవలక్ష్మి, వినయ్‌బాబు, ఏసన్న, ప్రభాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో జ్యోతి ఉత్సవాలు నిర్వహించాలి - ఎమ్మెల్యే

**బనగానపల్లె, మార్చి20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి వార్షిక ఉత్సవాలు ఉగాదితో మొదలై వారం రోజులపాటు జరగనున్నాయి. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరిదేవి వార్షిక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు ఈనెల 25వ తేది జరగనున్నాయని వివిధ రాష్ట్రాల భక్తులు నందవరం తరలివస్తారని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తగు వసతి, ఇతర సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈనెల 24,25,26వ తేదిల్లో ఉత్సవంలో ప్రధానమైనవని తెలిపారు. మంచినీరు, వసతులు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. అన్ని శాఖల అధికారులు దేవాదాయశాఖ అధికారులతో కలిసి సమన్వయంగా పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బరాయుడు, ఎంపిడివో శివరామయ్య, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

